జాతీయ యోగా పోటీలకు వాగ్దేవి విద్యార్థిని ఎంపిక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జాతీయ స్థాయిలో రాణించాలి ఈనెల 27 28వ తేదీ లో తమిళనాడులోని దిండిగల్ పి ఎస్ ఎన్ఎ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే జాతీయస్థాయి యోగా పోటీలకు మా వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థిని సుప్రజ ఎన్నికైనట్లు కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఆ విద్యార్థిని వాళ్లు అభినంది ంచారు. ఈ సందర్భంగా విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జీవితంలో ఒక సక్సెస్ ఫుల్ పర్సన్ గా, ఆదర్శమైన వ్యక్తిగా నిలవాలని విద్యార్థికి సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, జిల్లా యోగాసన్ స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సాయికుమార్, ట్రెజరర్ సురేష్ మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

బుధవారం | జనవరి 24, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ సలహాదారులకు శుభాకాంక్షలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాబోయే ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అర్క వేణు గోపాల్ ప్రభుత్వ సలహాదారుడు మర్యాదపూర్వకంగా కలిసి బెక్కరి దంపతులు సన్మానించారు. మంగళవారం హైదరాబాదులో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అనిత రెడ్డి , మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బెక్కరి మధు



సూదన్ రెడ్డి కలిసి జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంబులయ్య



నవతెలంగాణ- హన్వాడ

హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 29 నిర్వహించే మాదిగల విజ్ఞాన సభకు మాదిగ కులాలు అభిమానులు మేధావులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దెల్లి జంబులయ్య పిలుపునిచ్చారు. మంగళవారం హన్వాడ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు మాదిగల విజ్ఞాన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల మంది మాదిగలు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో జనాభా ప్రకారం రెండు ఎంపీ సీట్లు రెండు రాజ్యసభ సీట్లు రెండు మంత్రి పదవులు ఒక ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవులు జనాభా ప్రకారం కేటాయించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన దళిత బంధు పథకం ను త్వరలో పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సి హెచ్ రాజు, జంగా హనుమంతు, బాలకృష్ణయ్య, రావుల కృష్ణ, జయన్న లక్ష్మయ్య శీను యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లు రవికి అభినందనలు



ఊరుకొండలో..

నవతెలంగాణ - ఊరుకొండ

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఢిల్లీ ప్రత్యేక ప్రభుత్వ ప్రతినిధిగా మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవిని నియమించడం పట్ల కాంగ్రెస్ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం డాక్టర్ మల్లు రవి నివాసంలో ఊరుకొండ మండల కాంగ్రెస్ ముఖ్య నేతలు డాక్టర్ మల్లురవిని కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, మధుసూదన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, వీరెడ్డి పర్వత్ రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, దుబ్బ మల్లేష్, శ్రీనివాసులు, సంతోష్ రెడ్డి, ఆరిఫ్, శేఖర్ గౌడ్, దయాకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు,

వనపర్తి : ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ, డాక్టర్ మల్లు రవిని నియమించిన సందర్భంగా వనపర్తి జిల్లా వాసులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎంపీ కాలనీలో డాక్టర్ మల్లు రవి ఇంట్లో కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ వారి బృందం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మల్లు రవిని శివకుమార్, శ్రీనివాసులు సాగర్, రాములు, చందు తదితరులు కలిసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో పార్టీ పరంగా ప్రభుత్వపరంగా మరెన్నో పదవులు ఇంకా పొందాలని, నాగర్ కర్నూల్ పార్లమెంటరీ సీటు దక్కించుకొని గెలిచి కేంద్ర ప్రభుత్వంలో మంత్రిత్వ శాఖ పొందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అలాగే వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ, వారితో మర్యాదగాపూర్వకంగా వనపర్తి రాజకీయాలు, తదితర అంశాలు మాట్లాడినట్లు వారు పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ- పెబ్బేరు



ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెబ్బేరు మండలంలోని పాత పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై జగదీశ్వర్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎనుముల కర్ణాకర్ (25) యు వకుడు సోమ వారం సాయంత్రం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా అతన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైద రాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారని ఎస్సై తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున కరుణాకర్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడు పెబ్బేరులోని ఓ వ్యా పార దుకాణంలో డబ్బులు అప్పుగా తీసుకొని చెల్లించలేని పరిస్థితిలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు కర్ణాకర్ తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..

- డీఎంహెచ్ వో సుధాకర్ లాల్



నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అపోహలకు తావు లేకుండా యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని.. ఒక్కరి రక్తదానం వల్ల ఎందరికో ప్రాణదానం చేసిన వారౌతారని డిఎంహెచ్ వో సుధాకర్ లాల్, రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు అన్నారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం, భారతీయ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నేతాజీకి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేతాజీ యువజన సంఘం ప్రాంగణంలో సుమారుగా 60 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో నవభారతి అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నేతాజీ యువజన సంఘ సభ్యులు అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, మండల్ కోఆప్షన్ ఖలీల్ పాషా, ఉప సర్పంచ్ నారాయణ, వార్డు సభ్యులు లక్ష్మయ్య, నేతాజీవుల సంఘంఅధ్యక్షులు అభిషేక్, చిరు, ఎతదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా 'రైతువేదికలు'

- ఉమ్మడి జిల్లాలో 476 రైతు వేదికలు
- ఖర్చు 104.72 కోట్లు
- శ్మశాన వాటికలు, డంపింగ్‌యార్డులు, క్రీడాప్రాంగణాలూ నిరుపయోగమే...

ఒక వైపు పంచాయితీలపై భారాలు పెరిగాయని గగ్గోలు పెడుతుంటే మరో వైపు గత పాలకులు అభివృద్ధి పేరుతో రైతు వేదికలు,స్మశాన వాటికలు నిర్మించి మరింత అప్పుల్లో ముంచారు. ఒక రైతు వేదికల కోసమే ఉమ్మడి జిల్లాలో 176 భవనాలకు 104.72 కోట్లు ఖర్చు చేసింది.స్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డుల కోసం మరో రెండు వందల కోట్లకు పైగా ఖర్చు చేశారు. గత పాలకులు చేసిన నిర్వాకం వల్ల పంచాయితీలు నిధులు లేక నిర్వహణ భారమై అప్పుల్లో కూరుకుపోయారని పలువురు సర్పంచులు, కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

గతంలో విద్యుత్ చార్జీలను ప్రభుత్వమే భరించేవారు. పంచాయితీలకు ఎస్ఎఫ్‌సి,15ఫైనాన్స్ నిధులు తప్ప ఇతర గ్రాంట్ ఏమీ రావడం లేదు.నిధులు లేక ఇబ్బందులు పడుతున్న పంచాయితీలపై రైతు వేదికలు, స్మశాన వాటికలు, డంపింగ్, క్రీడా ప్రాంగణాలు నిర్మాణం వీరికి ఉరితాడుగా మారింది. పంచాయతీ సర్పంచులు ఎటువంటి ఆదాయం లేకున్నా లక్షలు ఖర్చు పెట్టి వీటిని నిర్మించారు.సకాలంలో డబ్బులు రాక అనేక మంది బంగారు తాకట్టు పెట్టారు. మరికొంత మంది అయితే వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పులు తెచ్చి నిర్మాణం చేపట్టారు. ముఖ్యంగా రైతులకు నాణ్యమైన సాగుకోసం రైతు వేదికలు ఉపయోగపడతాయని ప్రచారం చేశారు. రైతు వేదికలు ఊరికి దూరంగా ఉండటమేగాక మౌళిక వసతులు ఏర్పాటు చేయకపోవడంతో అవి ఉపయోగంలోకి రాలేదు. ఉమ్మడి జిల్లాలో 476 రైతు వేదికలు ఉండగా మహబూబ్‌నగర్ జిల్లాలో 88 రైతు వేదికలను 19.36 కోట్లతో నిర్మించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 97 రైతు వేదికలు 21.34 కోట్లతో పనులు పూర్తి చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 143 రైతు వేదికలు 31.46 కోట్లు, నారాయణపేట జిల్లాలో 77 రైతు వేధికలు 16.94 కోట్లు వనపర్తి జిల్లాలో 74 రైతు వేదికలు 15.62 కోట్లు ఖర్చు రైతు వేదికలను నిర్మాణం చేశారు. ఊరికి దూరంగా నిర్మాణం చేయడం వల్ల వీటిని అధికారులు రైతులు సైతం ఉపయోగించుకోవడం లేదు. నాగర్‌కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామ రైతు వేదిక తాడూరు శివారులో ఏర్పాటు చేశారు. 80 శాతం రైతు వేదికలు ఇలాగే నిర్మించడం మౌళిక వసతులు ఏర్పాటు చేయకపోవడమే గాక అధికారులు ఇక్కడ తమ కార్యక్రమాలను నిర్వహించడానికి సుముఖంగా లేరు.

ఇతర నిర్మాణాలు సైతం

ప్రతి గ్రామంలో నిర్మించిన శ్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డులు ఉపయోగంలోకి రాలేదు. ఒకో జిల్లా రూ. 50 కోట్లు చొప్పున ఐదు జిల్లాలకు సుమారు రూ. 250 కోట్లు ఖర్చు చేసి స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగాణాలు ఏర్పాటు చేశారు. వీటి నిర్మాణాలు సైతం లోపబూయిష్టంగా ఉన్నాయి. ఇసుక కొరత కారణం చూపి మట్టితోనే నిర్మాణాలు చేయించారు. ఇప్పటికే పగుళ్ల వచ్చి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిని వాగులు వంకలు, చెరువుల మధ్య నిర్మాణం చేశారు. వర్షాకాలంలో వీటిని ఉపయోగించుకోలేని స్థితి ఉంటుంది. ఇవి ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

ప్రభుత్వ భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలి



తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన రైతు వేదికలను ఉపయోగంలోకి తీసుకరావాలి.కోట్లు ఖర్చు చేసిన నిర్మాణం చేసిన ఈ భవనాలు ఉపయోగం లోకి వస్తేనే రైతులకు సాగు విషయంలో అవగాహన ఉంటుంది. వ్యవసాయ అధికారులు రైతులకు సలహాలు సూచనలు ఇక్కడి నుండే ఇవ్వాలి. ముఖ్యంగా ఇక్కడ టాయిలెట్,తాగునీరు వంటి సౌకర్యం వంటి వాటిని కల్పించాలి. ఇంకా శ్మశాన వాటికలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్ యార్డులను ఉపయోగించి గ్రామీణ స్వచ్ఛతకు చర్యలు తీసుకోవాలి.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, వనపర్తి

ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస సౌకర్యాలను పరిష్కరిస్తా



- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థుల కనీస సౌకర్యాలు పరిష్కరించడానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో ఎమ్మెల్యే సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను పునరుద్దరణ చేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికలు చదువుకుంటున్న ఈ వోకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ చెడిపోతే బాగు చేయడానికి రెండున్నర సంవత్సరాలు పట్టిం దని వారు అన్నారు. దీనిని బట్టి చూస్తే గత ప్రభుత్వం విద్యా వైద్య రంగాలను ఎంత నిర్లక్ష్యానికి గురి చేసేయు తెలుస్తుం దన్నారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి ప్రాధాన్యత ఈ రెండు రంగాలకు ఇస్తున్నట్లు వారు తెలిపారు. కళాశాలలు పాఠశాలలో కనీస సౌకర్యాలైన మంచినీటి సౌకర్యం టాయిలెట్స్ ముఖ్యమైనవని ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు పర్యవేక్షణలు చేయాలని తెలిపారు. ఈ చిన్న సమస్యలకు పరిష్కరించడం కనీసం మన ధర్మంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి చదవడం రాయడం నేర్పించాలి

- మండల విద్యాధికారి రాజు నాయక్

నవతెలంగాణ- హన్వాడ

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి చదవడం రాయడం ఉపాధ్యాయులు తప్పనిసరిగా నేర్పించాలని మండల విద్యాధికారి రాజు నాయక్ తెలిపారు మంగళవారం మండలంలోని యూపీఎస్ పెద్దదర్పల్లి జెడ్పీహెచ్ ఎస్ పీఎస్ తంకర పాఠశాలలను ఉదయం ప్రార్థన సమయంలో సందర్శించారు. విద్యార్థుల ప్రగతిని సివిల్ వర్క్ పరిశీలించారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా చదవడం రాయడం వచ్చే విధంగా బోధించాలన్నారు. ప్రార్థన సమయానికి ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. గౌరవ ఎమ్మెల్యే పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ మెటీరియల్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనికి మండల స్థాయిలో సమావేశం ఏర్పాట్లను వివరించడమైనదని అన్నారు ఈ నెల 29న ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించరు. ఈ కార్యక్రమంలో సిఆర్పి కుమార్ గౌడ్, హెచ్ఎంలు రాజ శేఖర్ ,నర్సింగమ్మ ,మురళీకృష్ణ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు



మట్టి దిబ్బలను తొలగించాలి : సీఐటీయూ

నవతెలంగాణ- జడ్చర్ల

మట్టి దిబ్బలను తొలగించాలని సీఐటీయూ నాయకులు అందజేశారు.జడ్చర్ల మున్సిపాలిటీ గాంధీ చౌరస్తా, విజయ నర్సింగ్ హోం ముందర ఉన్న మట్టి దిబ్బలను తొలగించాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ గారికి వినతి పత్రం అందించారు.స్థానికంగా రోడ్ల మరమ్మత్తు జరుగుతున్న ఎడల దాదాపు నెల రోజుల కిందట నుండి తీసిన గుంతలను మట్టిని తొలగిం చాలన్నారు. ప్రజలకు వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. మున్సిపల్ మరియు మిషన్ భగీరథ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ప్రమాదాలకు గురవుతున్నారని గుర్తుచేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తీసినటువంటి ఆ పెద్ద గుంతను మున్సిపల్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది పట్టించుకోవడంలేదని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఎల్ఐసి వరకు రెండు వైపుల రోడ్డు మరమ్మత్తుల గురించి తొవ్వినారు అవి నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ఒకవైపు రోడ్డుపూర్తి అయినా తర్వాత ఓ సైడు వేయాలన్నారు. పనులు,త్వరితగతిన పూర్తి చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి .సత్యయ్య ,సీఐటీయూ జిల్లా నాయకులు బాగీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.



నవతెలంగాణ

వనపర్తి

బుధవారం | జనవరి 24, 2023 | www.navatelangana.com

సుభాష్ చంద్రబోస్ సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్
- సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



నవతెలంగాణ – వనపర్తి

దేశ స్వాతంత్ర ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ స్వతంత్ర పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాముల యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆజాద్ హిందూ ఫౌజ్ ను స్థాపించి, తనకంటూ ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని భారత దేశ దాస్య సుంకలాలను తొలగించాలని అహర్నిశలు గా కృషి చేశారని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగం భారతావని ఎప్పటికీ గుర్తించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిసి డెలిగేట్ శంకర్ ప్రసాద్, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు యాదయ్య మైనార్టీ సీనియర్ నాయకులు కమురుమియా, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, చీర్ల జనార్దన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి బాబా, రాగి వేణు, నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, రిటైర్మెంట్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు వేణాచారి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, సందీప్, వెంకటేశ్వరి రెడ్డి, ఎల్లయ్య, మదుకర్, ఆఫ్సర్, ఆనీఫ్, చంధపురం కురుమూర్తి, మహేష్, అబ్దుల్లా, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమాద్, వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జాన్ , భాస్కర్, వివిధ మండలాల అధ్యక్షులు నారాయణ, పెంటయ్య, ఏఐసిసి కోఆర్డినేటర్ నాగార్జున, శ్రీను, విజయ్, ఏ.ఆర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ రికార్డుల పరిశీలన



నవతెలంగాణ– ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణాపురం గ్రామపంచాయతీ రికార్డులను వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని వివిధ రికార్డులను పరిశీలించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్,మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ,మండల పంచాయతీ అధికారి నర్సింగరావు, గ్రామ సర్పంచ్ తుకారం నాయక్ ,ఉప సర్పంచ్, మరియు గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కర్వెనలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు

నవతెలంగాణ – మదనాపురం

మదనాపురం మండలంలోని కర్వెన గ్రామ ఆంజనేయుని దేవాలయంలో ఆ గ్రామ నాయకులు,ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేపట్టారు..గ్రామంలోని వీధుల గుండా ర్యాలీ చేపడుతూ క్షోబ యాత్రను చేపట్టారు.గ్రామ సర్పంచ్ అనితరామచంద్రి నాయక్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివ రాములు, వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

బస్సు బైక్ ఢీ ఒకరు మృతి..

నవ తెలంగాణ– కందనూలు

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని మెడికల్ కళాశాల ఎదురుగా మంగళవారం బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు బిజినెపల్లి మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన తిరుమలేష్ (28) అక్కడికక్కడే మృతి... భార్య లక్ష్మి పరిస్థితి విషమం జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు.

ప్రసాద్ స్కీం పనులను పరిశీలన



నవతెలంగాణ–అలంపూర్

జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాల అభివృద్ధిలో భాగంగా అలంపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రసాద్ స్కీమ్ పనులను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడుతో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని డిఇ ధనరాజ్, సైట్ ఇంజనీర్ దాసరి రామకృష్ణలను ఆదేశించారు.వసతి గదులు, అన్నదాన సత్రము,కళ్యాణ మండపములను పరిశీలించి నిర్మాణాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిన్ని కృష్ణయ్య, ఆలయ ధర్మకర్తలు, బీఆర్ఎస్ నాయకులు పెద్దారెడ్డి, సర్దార్, రుక్కు, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

అగ్గిపెట్టెలతో గొర్ల కాపర్లు, అడవికి వెళ్లకూడదు

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

నేడు కొల్లాపూర్ మండల పరిధిలో చుట్టుపక్కల గ్రామాలల్లో మొలచింతపల్లి , నార్లాపూర్ గ్రామాలలో అటవీ అధికారులు అటవీ సంరక్షణలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ అటవీ కి నిప్పు పెట్టకుండా సకల జీవరాశికి , చెట్లకి ఎలాంటి హాని జరగకుండా ఉండడం కోసం గ్రామంలోని గొర్ల కాపరులకు, పశువుల కాపరులకు, రైతులకు అగ్గిపెట్టెతో ఎవరు కూడా అడవి ప్రాంతంలోకి ప్రవేశించకూడదన్నారు, ఒకవేళ ప్రవేశించినట్లయితే చట్టపరంగా తగు చర్యలు తీసుకొనబడును అని అది చట్టరీత్యా నేరమన్నారు. అదే విధంగా వన్య ప్రాణుల సంఖ్య పెరగడం ముఖ్యంగా పులుల సంచారం పెరిగినందున శివ స్వాములు తమ పాదయాత్రను కూడా అటవీ గుండా కాకుండా ఇతర మార్గాల్లో వెళ్ళాలని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ క్షితిజ మేడం ఆదేశాల మేరకు అధికారులు కూడా పులుల సంరక్షణ పై పర్యవేక్షణ చేసి ఎలాంటి హానికరమైన చర్యలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై నిరంతరం నిఘా ఉండాలని సూచించిన మార్గదర్శకాల్లో భాగంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్ర రెడ్డి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు కొల్లాపూర్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పట్లు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ– వనపర్తి

గణతంత్ర దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులతో కలిసి పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. 75వ గణతంత్ర వేడుకలు అద్భుతంగా ఉండాలని సూచించారు. వేడుకకు అవసరమైన వేదిక, స్టాల్, ప్రజలు కూర్చోడానికి పండాల్స్, పోలీస్ పరేడ్ నిర్వహణ వంటి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రాంగణం మొత్తం శుభ్రం చేసి, పండాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువుగా మైదానం సిద్ధం చేయాలని సూచించారు.



ఎన్నికల ప్రలోభాల నివారణకు మొబైల్ యాప్

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ– వనపర్తి

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి ప్రలోభాలను అరికట్టేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ.ఎస్.యం.ఎస్. (ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్) మొబైల్ యాప్ ను మరింత ఆదునికరించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఉదయం కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులతో ఈఎస్ఎంఎస్ యాప్ ను ఉపయోగించటం పై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ సాంకేతిక అధికారి సంతోష్ ఫతారియ మొబైల్ యాప్ పనితీరు, ఉపయోగించే విధానాన్ని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నోడల్ అధికారులకు వివరిస్తూ ఈఎస్ఎంఎస్ యాప్ ను తెలంగాణ ఎన్నికల సందర్భంగా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అప్పుడు జిల్లా కమిటీ మాత్రమే లాగిన్ అయి సీజ్ చేసిన మొత్తాన్ని యాప్ లో నమోదు చేసేవారమన్నరు. ప్రస్తుతం ఈ యాప్ ను ఆధునీకరించి ఎఫ్ఎస్టి., సర్విలియన్ స్టాటిస్టికల్ టీం , ఇతర సీజర్ బృందాలు ఈ మొబైల్ యాప్ ను ఉపయోగించి ఎక్కడ తనిఖీ లు చేస్తారో అక్కడే పట్టుబడిన డబ్బు, లిక్కర్, ఇతర సామాగ్రి ని మొబైల్ యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొబైల్ యాప్ లో ఫీడ్ చేసిన అనంతరం ఇది జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారి, కేంద్ర ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఒకసారి సీజ్ చేసిన వివరాలు అదేరోజు రాత్రి 12 గంటల వరకు మాత్రమే మార్పు చేర్పులకు అవకాశం ఉంటుందన్నారు. 12 తర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్ళిపోతుందనీ తెలిపారు. అంతకు ముందు పలుసార్లు రికార్డులు రాయడం, డబుల్ రికార్డులు కావడం వంటి సమస్యలు ఉండేవని ఇక ఈయాప్ ద్వారా ఎలాంటి సమస్యకు చెక్ పెట్టినట్లు అయిందన్నారు.ఈ మొబైల్ యాప్ పై త్వరలో నోడల్ అధికారులకు డెమో క్లాస్ ఇప్పించి సమర్థవంతంగా ఉపయోగించే విధంగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.ఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.





ధరణి పోర్టల్ లో మార్కింగ్ చేయాలి

- ధరణి పోర్టల్ లో మార్కింగ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

జిల్లాలో కొనసాగుతున్న నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి పూర్తయిన భూసేకరణకు వివరాలను అవార్డుయుక్తంగా ధరణి పోర్టల్ లో మార్కింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నీటి పారుదల, రెవెన్యూ అధికారులతో భూసేకరణ, పునరావాసంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పరిధిలో సంబంధిత తహసీల్దార్లు ఆర్ అండ్ ఆర్ కొంకల పల్లి, బండరావిపాకుల సెంటర్లలో స్కూల్ బిల్డింగ్స్ కొరకు అనువైన స్థలం ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా, గోపాల్ దిన్నె రిజర్వాయర్ కు సంబంధించి పురోగతిపై ఇరిగేషన్ ఎస్ఈతో సమీక్షించారు. గత రెండు సంవత్సరాల క్రితం చేపట్టిన గణప సముద్రం, బుద్దారం, ఖాన్ చెరువు రిజర్వాయర్లకు సంబంధించి పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా రిజర్వాయర్ల ఫీల్డ్ లో ఉన్న సమస్యలు తొలగించి, ల్యాండ్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ప్రాజెక్ట్ ల భూ సేకరణ వివరాలను ధరణి పోర్టల్ లో మార్కింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. కోర్టు కేసులకు సంబంధించి సకాలంలో పారావైజ్, రిమార్క్స్, కౌంటర్స్, సూచనలు సకాలంలో పంపి న్యాయపరంగా ఎదురయ్యే సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ తిరుపతి రావు, ఎస్డీసీ సీహెచ్ వెంకటేశ్వర్లు, నీటిపారుదల, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



26న ర్యాలీని జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవ తెలంగాణ– వనపర్తి

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై జనవరి 26న జిల్లా కేంద్రంలో జరిగే వాహనాల ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పిలుపు నిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం), కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక ,రైతు ,ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని వనపర్తి జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో సీఐటీయూ, రైతు సంఘాలు, కూలీ సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జనవరి 24, 25 తేదీలలో జిల్లావ్యాప్తంగా కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. జనవరి 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా సిఐటియ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడలుగా తీసుకువచ్చిందని అన్నారు. వీటివల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. యాజమాన్యాలకు ఉపయోగపడుతుందన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కోరుకుంటున్నారని అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధులలో కోత పెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదని పైగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉన్న ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారని అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ బందు నుజయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కార్పొరేట్లని తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజన్న, జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఎం రాజు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు సాయిలీల, అనిత, ఉపాధ్యక్షులు నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ల పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేస్తా

- మాజీ ఎంపీ మంద జగన్నాథం

నవ తెలంగాణ– ఇటిక్యాల

పార్టీ అధిష్టానం ఆదేశిస్తే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమని మాజీ పార్లమెంట్ సభ్యుడు మందా జగన్నాథం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలో తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడే పార్లమెంటు సభ్యుడు టికెట్ ఆశించి అధిష్టానం దృష్టిలో ఉంచామన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు విని పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలను 100 రోజుల్లో పూర్తి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలలో 2 పథకాలను అమల పరిచిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ ఏ పథకం అమలుపరచలేదని గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నెరవేర్చేందుకే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. వికారా ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు శేషం గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు రాధా, యోహన్, బీసన్న తదితర కార్యకర్తలు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | జనవరి 24, 2024 | www.navatelangana.com

ఘనంగా నేతాజి జయంతి వేడుకలు

నవతెలంగాణ-కందనూలు



జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, జిల్లా విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ భవనం ఆవరణలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జరుపుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా, జిల్లా అధ్యక్షుడు జై రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నేతాజీ ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుతం యువత నడుచుకోవాలని ఆయనలోని త్యాగం స్ఫూర్తి గర్వించదగ్గ విషయమన్నారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో నేతాజీ పాత్ర ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఖాజాబీ ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగస్తుల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి యుగంధర్ రెడ్డి, వెంకట శెట్టి, పాండు, శ్రీనివాసులు, సాయిరెడ్డి, ప్రభాకర్, సురేందర్, జానకి రాములు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలకపల్లి : స్వాతంత్ర సమర వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం శ్రీనివాస్ గౌడ్, ఎం శివ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర వహించిన గొప్ప నేత సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. నేటి తరానికి ఆదర్శ నాయకుడని అలాంటి నాయకుని అడుగుజాడలో నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం విజయ్ గౌడు, సువర్ణ, రామస్వామి, రమేష్ గౌడ్, అనూష, అనిత, బాలమణి, రేణుక, సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన అర్పించిన క్లబ్ అధ్యక్షుడు రాములు, మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎం.డి.నజీర్, వార్డ్ నెంబర్ ఎం.డి.పాష, బాల రాజు, గుబ్బ రవి, సీనియర్ నాయకులు ఈశ్వర్, లవకుశ, పాల్గొన్నారు.

కేజీబీవీని సందర్శించిన డీఈవో



ఉప్పునుంతల : మండలంలో కస్తూర్బా పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి గోవిందరాజులు సందర్శించి పదో తరగతి విద్యార్థులను అన్ని సబ్జెక్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే ప్రతి రోజు మెనూ పాటించాలని ప్రత్యేక అధికారిణికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ల శెట్టి, ప్రత్యేక అధికారిణి సైదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



పదర : మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని సర్పంచ్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండ ల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యా హ్న భోజనానికి విద్యార్థులు గైహాజరు కాకుండా చూసుకోవాలని హెడ్మాస్టర్‌కు సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. త్వరలోనే నీటి సమస్యను తీరుస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామ లింగయ్య యాదవ్, వార్డు నెంబర్ రేణుక సతీష్ యాదవ్, నాయకులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలి

- తెలంగాణ దండోరా జిల్లా అధ్యక్షులు బొల్లె విష్ణు

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన నాగర్‌కర్నూల్ జిల్లా ను భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని తెలంగాణ దండోరా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బొల్లె విష్ణు కోరారు. గతంలో బీఆర్ఎస్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు అనేకసార్లు విన్నవిం చినా, వినతి పత్రాలను ఇచ్చిన పెడచెవిన పెట్టారన్నారు. కొత్తగా రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నాగర్ కర్నూల్ జిల్లా పేరును అంబేద్కర్ జిల్లాగా మార్చాలని కోరారు.

కాంగ్రెస్ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధికి అభినందనలు

పెద్దకొత్తపల్లి : కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కాంగ్రెస్ ఢిల్లీ ప్రత్యేక పద్ధతిగా మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లురవిని నియమించినందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య హర్షం వ్యక్తం చేశారు. మంగళ వారం డాక్టర్ మల్లురవి నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు : డీఈఓ

కందనూలు : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25న జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని డీఈఓ గోవిందరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 'ప్రజాస్వామ్యంలో ఓటింగ్‌కు మించినదేది లేదు, నేను తప్పక ఓటేస్తాను, ఓటు ప్రాధాన్యం' అనే అంశంపై అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలని ఆయన చెప్పారు. ఈ పోటీలు 25న ఆయా పాఠశాలల్లో విద్యార్థులచే నిర్వహించే ఫోటోలను పంపించాలని డీఈఓ సూచించారు.

ఒలంపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి



కందనూలు : నాగర్‌కర్నూల్ ఈశ్వర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని విద్యా ర్థులు డిసెంబర్ నెలలో నిర్వహించిన కేపీటీ లెవెల్-2 ఒలంపి యాడ్ పరీక్షలో 18మంది విద్యార్థులు కేపీటీలో భాగమైన ఎంపీటీ, పీపీటీ, సీహెచ్‌పీటీ పరీక్షల్లో పాల్గొని ఇద్దరు విద్యార్థులకు రూ.1000 క్యాష్ ప్రైస్, 10 మంది విద్యార్థులకు మెడల్, సర్టిఫికెట్, 18మంది విద్యార్థులకు అప్రిసియేషన్ సర్టిఫికెట్స్ సాధించా రని పాఠశాల ప్రిన్సిపాల్ రాజీవ్ ప్రియదర్శన్ తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్ రెడ్డి, కో-ఆర్డినేటర్ మధుసూదన్, డీన్ శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాలు



తిమ్మాజిపేట : ఈనెల 28న తిమ్మాజిపేట మండల కేంద్రంలో జరిగే టీఎస్ యూటీఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా 4వ విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.శ్రీధర్‌శర్మ పిలుపునిచ్చారు. ఈ సమావేశాల కరపత్రాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఎంఈఓ శ్రీనివాసులు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సత్యనా రాయణశెట్టి, టీఎస్ యూటీఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల, బదిలీల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్ విధానం రద్దు చేసి పండిట్ పీఈటీ పోస్టుల అప్గ్రేడెయిన్ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న మూడు డీఏలను వెంట నే విడుదల చేయాలని, పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమం లో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి.నసీర్, ఎం.శ్రీనివా స్, నాయకులు రాధాకృష్ణ, లక్ష్మణ, ఎం.డి.సమీర్, లక్ష్మీకాంత్, రవితేజ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య కేసు నమోదు

తెలకపల్లి : ఆర్థిక ఇబ్బందులు భరించలేక మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ నారాయణ వివరాల ప్రకారం మండల పరిధిలోని కారువంగ గ్రామానికి చెంది న మొలగర రామకృష్ణ(44) ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై సోమవా రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకోగా అతని కుమారుడు, చుట్టు పక్కల వారు గమనించి రామకృష్ణను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు హెడ్ కానిస్టే బుల్ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్ కానిస్టేబుల్ తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో తపాలా పొదుపు పథకాలు తెరిపించాలి

- జిల్లా తపాలా అధికారి జి.నరసింహ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



గ్రామీణ ప్రాంతాలలో తపాలా పొదుపు పథకాలు తెరిపించాలని నాగర్‌కర్నూల్ జిల్లా తపాలా అధికారి జి.నరసింహ్మ తపాలా సిబ్బందికి సూచించారు. మంగళవారం పెద్దకొత్తపల్లి తపాలా కార్యాలయంలో గ్రామీణ తపాలా కార్యాలయంలో సిబ్బందికి తపాలా పథకాలపై అవగాహన కలిగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరురిలోగా ప్రతి బ్రాంచి కార్యాలయంలో సుకన్య సమృద్ధి, రికవరింగ్ డిపాజిట్, సేవింగ్ బ్యాంకు, తపాలా బ్యాంకు, పొదుపు ఖాతాలు తెరిపించాలనీ సిబ్బందికి సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తామనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీర్ జగన్, సబ్ పోస్ట్ మాస్టర్ రవికుమార్, గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

పాల బిల్లుల కోసం.. పాడి రైతుల ఎదురుచూపులు..

- పట్టించుకోని సంబంధిత అధికారులు
- అధికారులకు ఓ న్యాయం.. పాడి రైతులకు ఓ న్యాయమా..?
- మండల పాడి రైతుల ఆవేదన

నవతెలంగాణ-ఊరుకొండ

పాడిపైనే జీవనం కొనసాగిస్తున్న ఎంతోమంది పాడి రైతులు వరుసగా మూడు బిల్లులు రాకపోవడంతో చేసేదేమీ లేక కనీసం పూట గడవని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊరుకొండ మండల పరిధిలోని జగబోయినపల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గడ్డం విష్ణు, ఏ.రాజు, సయ్యద్ గౌస్, బీ.మల్లేష్ తదితరులు పాడి రైతులు విజయ్ డైరీలో పాలు పోసి పాల బిల్లులు కావాలని నిరసన వ్యక్తం చేశారు. ఊరుకొండ మండలం ఊరుకొండపేట విజయ డైరీ బీఎంసీ పరిధిలోని నర్సంపల్లి, గుండ్లకుంటపల్లి, ఊరుకొండ, ముచ్చర్లపల్లి, రాంరెడ్డిపల్లి, బొమ్మరాశిపల్లి, రాగూర్ తండా గ్రామాల రైతులు మాదారం బీఎంసీ, బోయిన్‌పల్లి బీఎంసీల పరిధిలోని పాడి రైతులు వరుసగా మూడు బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నామని ఆయా గ్రామాల పాడి



రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొద్దస్తమానం కష్టపడి పనిచేసి ఉదయం, సాయంత్రం మిల్క్ సెంటర్లలో పాలు పోసినప్పటికి నిర్ణీత సమయానికి బిల్లులు మంజూరు కాకపోవడంతో పాడి రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోయారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన విజయ డైరీలోనే పాల బిల్లులు సక్రమంగా రాకపోతే పాడి రైతుల జీవనం సాగేదెలా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విజయ డైరీ జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పాడి రైతులు కోరుతున్నారు.

బిల్లులు మంజూరు చేయాలి..



పాడి పరిశ్రమలో పనిచేసే అధికారుల నిర్లక్ష్యం మూలంగానే పాల బిల్లులు సక్రమంగా రావడం లేదు. ప్రతినిత్యం కష్టపడి పనిచేసే పాడి రైతులకు కూడా అధికారులకు ప్రతినెల వేతనాలు ఎలా వేస్తారో అదే విధంగా పాడి రైతులకు సమయంలో సక్రమంగా పాల బిల్లులు మంజూరు చేయాలి.

- ఎల్గొండ శ్రీనివాస్ రెడ్డి, జగబోయినపల్లి పాల సేకరణ కేంద్రం చైర్మన్

పాడి రైతులను ఇబ్బంది పెడితే పుట్టగతులు ఉండవు..



ప్రతినిత్యం కష్టపడి పనిచేసే పాడి రైతులను బిల్లుల మంజూరు విషయంలో ఇబ్బంది పెడితే సంబదిత అధికారులకు పుట్టగతులు ఉండవు. విజయ్ డైరీలో పాలు పోసే పాడి రైతులకు సక్రమంగా బిల్లులు మంజూరు చేయాలి.

-గడ్డం విష్ణు, పాల సేకరణ కేంద్రం సెక్రెటరీ

పాడి రైతులు ప్రతినిత్యం కష్టపడి పనిచేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన విజయ్ డైరీలో ఉదయం, సాయంత్రం ఆవులు, గేదెల పాలు పోసి పాల బిల్లుతో పూట గడుపుకుంటున్న ఊరుకొండ మండల పాడి రైతులు గత 45 రోజులుగా పాల బిల్లులు రాకపోవడంతో పాల బిల్లులు ఎప్పుడు వస్తాయోనని పాడి రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. కష్టపడి పనిచేసే రైతుల ఇబ్బందులు సంబంధిత శాఖ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల ఒకటో తారీకు రాగానే వేతనాలు తీసుకునే అధికారులు.. పాడి రైతులకు ప్రతి బిల్లు వెంటనే మంజూరు చేయాల్సిన విషయం మర్చిపోయారా అని.. పాడి పరిశ్రమలో పనిచేసే అధికారులకు ఓ న్యాయం.. ప్రతినిత్యం కష్టపడి పనిచేసే పాడి రైతులకు ఓ న్యాయమా..? అని పాడి రైతులు ప్రశ్నిస్తున్నారు.

పాడి పైనే జీవనోపాధి కొనసాగిస్తున్నాం..



వ్యవసాయంలో ఏలాంటి దిగుబడి లేకపోవడంతో పాడిపైనే జీవనోపాధి కొనసాగిస్తున్న పాడి రైతులకు బిల్లు సక్రమంగా రాకపోవడంతో కుటుంబ జీవనం ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా సంబధిత శాఖ అధికారులు స్పందించి బిల్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి

-ప్రభాకర్ రెడ్డి, పాడి రైతు

కుటుంబ జీవనం ఇబ్బందికరంగా మారింది..



ప్రతినిత్యం కష్టపడి పనిచేసి ఉదయం, సాయంత్రం విజయ్ డైరీలో పాలు పోసే పాడి రైతులకు బిల్లులు సరైన సమయంలో సక్రమంగా మంజూరు చేయాలి. పాలబిల్లు రాకపోవడంతో కుటుంబ జీవనం ఇబ్బందికరంగా మారింది.

- యాదగిరి రెడ్డి, పాడి రైతు

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా..

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-కందనూలు

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం తన చాంబర్‌లో జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు 2024-25 వార్షిక సంవత్సరాల బడ్జెట్ అంచనాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తకాలు చదివితే జ్ఞానం వస్తుందన్నారు. జిల్లాలోని 17 గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. అధికారులు ప్రజలకు గ్రంథాలయాలపై అవగాహన కలిగించాలన్నారు. వాటి ప్రాముఖ్యతపై వివరించాలని చెప్పారు. అనేక రకాల పుస్తకాలు, న్యూస్ పేపర్స్ గ్రంథాలయాలలో ఉంటాయనీ అందుబాటులో ఉండే గ్రంథాలయాలకు వెళ్లి చదువుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం



పుస్తకాలు తీసుకుని చదువుకోవచ్చన్నారు. పుస్తక పఠనం చాలా మంచిదన్నారు. అనేక మంది రచయితలు మంచి మంచి పుస్తకాలు రాయడం జరిగిందన్నారు. విద్యా, వైద్య గ్రంథా లతోపాటు, పాఠశాలలు, కళా శాలల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. లైబ్రేరి యన్‌లు ప్రజలకు గ్రంథాలయాల పట్ల అవగాహన కలిగించాల న్నారు. మండల కేంద్రాలలో ఉండే గ్రంథాల యాలకు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి చదవుకో వాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ యం.మనోజ్, ఆ శాఖ లైబ్రరీయన్ యం.సుబ్బయ్య పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడ్డ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళిత రైతుకు పందిరి కూరగాయల సాగు తోట ఏర్పాటుకు ఒక యూనిట్ ధర రూ.3లక్షల 50వేలు వీటిలో ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ 2లక్షల 10వేలు రాయితీగా బ్యాంకు రుణంగా రూ.లక్ష 40 వేలు ఇస్తుంది. జిల్లాలోని మొత్తం కింద యూనిట్లు 176మంజూరు అయ్యా యని, వీటిలో గ్రౌండ్ మాత్రం 136 గ్రౌండింగ్ అయినట్లు కొంతమంది లబ్ధిదా రులకు యూనిట్ల డబ్బులు అందలేదు. కాగా అన్ని యూనిట్లు గ్రౌండ్ అయ్యా యి. ఈ యూనిట్లు మంజూరుకు అధికారులు నకిలీ పత్రాలు సృష్టించి ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వాన్ని మోసం చేశారని, తక్షణమే ఆ అధికా రులపై క్రిమినల్ కేసు నమోదు చేసి డబ్బులు రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనిట్లు మంజూరుకు అధికారులు ఇన్వాయిస్ కోసం రెండు అధికృత ఏజెన్సీలను గుర్తించి, వాటిని కాదని కార్పొరేషన్ నిధులను నిర్వ హించే అధికారులు నకిలీ పత్రాలు సృష్టించి లబ్ధిదారులకు అందకుండా సాగు ఏర్పాటు చేయకుండా అధికారులే కాల్ చేశారు. కంపెనీలు ఏర్పాటు చేసి రైతుల కు వచ్చే సబ్సిడీలు ఇవ్వకుండా నకిలీ ఉద్యోగస్తులను సృష్టించి కూరగాయల సాగు పందిరి తోటను పక్కదారి పట్టించి అవినీతికి పాల్పడ్డారు. వీటిపైన చట్టపరంగా చర్యలు తీసుకో వాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమగల సత్యనారాయణ, శివరాము, శ్రీనివాసులు, నరసింహ, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

మైసమ్మ దేవస్థానం చైర్మన్‌కు సన్మానం



పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మైసమ్మ నాయనోనిపల్లి శివారులో వెలిసిన నాయనోనిపల్లి మైసమ్మ దేవత ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు ఎన్నికైన సందర్భంగా జొన్నల బోగుడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘం నాయకులు మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్, మండల అధ్యక్షులు సారాయి వీరయ్య, వెన్నచర్ల కర్ణా యాదవ్, చిన్న కొత్తపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎస్.రాము ముదిరాజ్, వినోద్‌కుమార్ గౌడ్, వావిళ్ళ బావి మల్లేష్, దేవుని తిరుమలాపూర్ అధ్యక్షులు వెంకటేష్, కటికే హుస్సేన్, మారేడుమాన్ దినే శంకర్, కొండాపూర్ జేఏసీ కుందేల నాగశేషి యాదవ్, యాదవ జాగృతి సేన తాలూకా సెక్రెటరీ బద్దుల ప్రవీణ్ యాదవ్, మంగదొడ్డి విష్ణు, చిన్న కొత్తపల్లి సద్దుల కురుమయ్య ముదిరాజ్, బొక్కలయ్య ముదిరాజ్, కోట్ల శివ, జగనతపూర్ రాజ్ ముదిరాజ్, సత్యనారాయణ, నాయనపల్లి మాలే నరసింహ, ఏదుల సాయిగౌడ్, తోకల రాము యాదవ్, ధర్మేందర్, మునీందర్, సిద్దయ్య, రాజు, మహేష్ ఉన్నారు.

జంతువుల సంరక్షణ అందరి బాధ్యత

- జిల్లా పరిషత్ సీఈవో ఉష

నవతెలంగాణ-కందనూలు

జంతువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఉష అన్నారు. మంగళవారం క్రీడా మైదానంలో జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో నిర్వహించిన జంతు సంరక్షణ ర్యాలీని జెడ్పీ సీఈఓ ఉష జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థుల ర్యాలీ జెడ్పి క్రీడా మైదానం నుండి శ్రీపురం ఎక్స్ రోడ్డు గుండ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు జంతు సంరక్షణకై విద్యార్థుల నినాదాలతో కొనసాగింది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జంతువుల సంక్షేమం కోసం ప్రభుత్వం జంతుహింస నివారణ చట్టం తెచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి పౌరుడు తప్పక తెలుసుకోవాలన్నారు. జంతువులు, పక్షులను, నీటిలో జీవించే జీవులను హింసించినా, చట్టప్రకారం జంతుసంక్షేమ బోర్డు శిక్షిస్తుందన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి.వి.రమేష్, డీఈఓ గోవిందరాజులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జంతు సంరక్షణ పక్షోత్సవాలు ఈనెల 30 వరకు నిర్వహింస్తామన్నారు. ఈనెల 14 నుంచి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో జంతు సంరక్షణకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సహకరించాలన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని, వన్యప్రాణులు కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే శిక్షార్హుల వుతారని హెచ్చరించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా 44 ఉన్నత పాఠశాలల విద్యార్థులచే జంతు సంరక్షణపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10మంది విద్యార్థులకు 26న రిపబ్లిక్ డే వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల శాఖ అధికారిని రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, వ్యాయామ ఉపాధ్యాయుడు శేఖర్ బాబు, ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జహీర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



29న ఎస్ఎంసీలకు ఎన్నికలు

- చేతులెత్తే పద్ధతిలో ఎన్నిక


నవతెలంగాణ-కందనూలు



పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలకు నగారా మోగింది. ఈ నెల 29న ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అన్ని యాజమాన్యాల పరిధి లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారనీ డీఈవో డాక్టర్ గోవిందరాజులు తెలిపారు. 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు సభ్యులుగా చేతులెత్తి ఎన్నుకునే విధానం ద్వారా ఎన్నిక చేపట్టనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఎయిడెడ్, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. 2019లో ఎస్ఎంసీల ఎన్నికలు నిర్వహించారు. ఆ తర్వాత కరోనా కారణంగా ప్రభుత్వం కమిటీల కాలపరిమితిని పొడిగిస్తూ వచ్చింది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల కావడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పాఠశాల పరిధిలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో పాల్గొనే విధంగా హెచ్ఎంలు ఈనెల 20న నోటిఫికేషన్, ఓటరు (తల్లిదండ్రుల) జాబితా విడుదల చేశారు. ప్రకటించిన ఓటరు (తల్లిదండ్రుల) జాబితాపై అభ్యంతరాలు తీసుకున్న అనంతరం 24న తుది ఓటరు జాబితా విడుదల చేసి, 29న ఎన్నికలు నిర్వించనున్నారు. అదే రోజు ఎస్ఎంసీ తొలి సమావేశం నిర్వహిస్తారు. కేటగిరీల వారీగా రిజర్వేషన్లు అమలు చేస్తారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 1 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీని ఏర్పాటు చేస్తాం. అన్ని యాజమాన్యాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహిస్తాం. 29న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహిస్తామని, మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు కొత్తగా ఏర్పడిన కమిటీ సమావేశం నిర్వహిస్తారని డీఈఓ డాక్టర్ గోవిందరాజు తెలిపారు.

25న ఛల్లో కలెక్టరేట్

కందనూలు : జిల్లా కేంద్రంలోని శ్రీపురం ఆటో అడ్డ అదేవిధంగా నల్లబెల్లి ఆటో యూనియన్ అడ్డాల దగ్గర ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని సంతకాల సేకరణ నిర్వహిస్తూ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ పబ్లిక్, ప్రైవేటు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిలి రామయ్య మాట్లాడుతూ ప్రమాదాలను తగ్గించేందుకు మోటార్ వాహన చట్టాన్ని సవరణలు చేస్తున్నామంటూ కేంద్ర ప్రభుత్వం ఎం.వి.యాక్టు 2019 తీసుకువచ్చిందని చిన్నచిన్న పొరపాటులకు కూడా వేలాది రూపాయలు జరిమానాలు వసూలు చేస్తూ, డ్రైవర్లకు జైలు శిక్షలు కూడా అమలు చేసేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. మొత్తం రవాణా రంగంలోని చిన్న యజమానులు ఓనర్ కం డ్రైవర్‌గా ఉన్నవారు. జీవించే పరిస్థితి లేకుండా కేంద్రం బీజేపీ ప్రభుత్వం చేస్తున్నది. పర్మిట్ ఇవ్వడం, ఫైనాన్సు 15సంవత్సరాల దాటిన వాహనాల స్క్రాప్, ఇన్సూరెన్స్, ప్రీమియం పెంపుదల, టోల్ చార్జీల పెంపు వంటివి ఈ చట్టం ద్వారా అమలు చేస్తున్నారు. అన్ని రకాల వాహనాల డ్రైవర్లతో సమస్యలపై ఈనెల 25న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సైదులు యాదయ్య కురుమయ్య అంజి రమేష్ సుల్తాన్ కృష్ణయ్య యాదయ్య భరత్ మైను శ్రీను నాగరాజు గోపాల్ భరత్ గిరి యాకూబ్ కాసిం భరత్ నాగయ్య ఉపేంద్ర పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలి

- యువ న్యాయవాది మారేడు ఈశ్వర్



పెద్దకొత్తపల్లి : 2024లో జరిగే పార్లమెంట్ ఎలక్షన్లలో నాగర్‌కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఇవ్వాలని మంగళవారం ఎమ్మెల్సీ కవితకు వినతి పత్రాన్ని ఇచ్చినట్లు తెలంగాణ ఉద్యమకారుడు, యువ న్యాయవాది మారేడు ఈశ్వర్ ఒక ప్రకట నలో తెలిపారు. తెలంగాణ ఏర్పాటు కోసం మలిదశ ఉద్యమం అవుతున్న సమయంలో ఉద్యమానికి ఆకర్షితుడై యూనివర్సిటీ ఓయూ వేదికగా స్టూడెంట్ ఆర్గనైజేషన్‌లో వివిధ పదవులకు రాజీనామా చేసి తన పీజీ సెమిస్టర్ పరీక్షలను సైతం బహిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు తెలుపుతూ ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్నో అవరోధాలను ప్రతిఘటనలను, లాఠీచార్జిలను, అరెస్టులను, అధిగమించి కీలక పాత్ర పోషించానని తెలిపారు. పెద్దకొత్తపల్లి మండల నివాసిని ఎస్సీ(మాల) సామాజిక వర్గానికి చెందిన నాకు నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని గతంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మాజీ మంత్రి హరీష్ రావు, నేడు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు విజ్ఞాపక పత్రం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జోగులాంబ-గద్వాల

బుధవారం | జనవరి 24, 2024 | www.navatelangana.com

ఈఎస్ఎంఎస్ పై అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

ఈఎస్ఎంఎస్ పై అధికారులు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన ఈఎస్ఎంఎస్ పై ఆన్‌లైన్ శిక్షణకు సంబం ధించి ఎలక్షన్ కమిషన్ న్యూ ఢిల్లీ కార్యాల యం నుంచి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాతు అందరు ఎంసీసీ నోడల్ అధికారులు,ఐటీ,ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ అధికా రులు,బ్యాంకర్లు,ఎస్ఎస్టీలు,ఎఫ్ఎస్టీలు తప్పనిసరిగా ఈఎస్ఎంఎస్ ఆప్ ను చరవాణిలో ఇన్స్టాల్ చేసుకోవాలనిఆదేశించారు.ఎలక్షన్ల సమయంలో స్వాధీనం చేసుకున్న డబ్బులు ఆటోమేటిక్ గా ఆప్ లో అప్డేట్ అవుతుందన్నారు. ఈ ఆప్ తో నకిలీ సమాచారాన్ని తొలగించ వచన్నారు. అదే విధంగా సరైన సమాచారం అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



నవతెలంగాణ- ధరూర్

ధరూరు మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వ్యవస్థాపకులు నేతాజీ సుభో చంద్రబోస్ జయంతి సందర్భంగా జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఈ కార్యక్రమంలో,జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, వెంకట్ రాములు,అంజి,రాజు, రామకృష్ణ, సత్య, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా నేతాజీ జయంతి



నవతెలంగాణ-అలంపూర్

అలంపూర్ పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు హాజరై నేతాజీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నేతాజీ సేవాసమితి ప్రధాన కార్యదర్శి వెంకటరామయ్య శెట్టి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ నేతాజీ స్వతంత్ర సమరయోధుడని, ఆయన ఆశయాలను యువకులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం వెంకట్రామయ్య శెట్టి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు భరతనాట్యమును ప్రదర్శించారు. మాంటిస్సోరి విద్యార్థులు మార్చ్ ఫస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి, కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, జితేందర్ గౌడ్, గురుదేవ్ పాఠశాల కరస్పాండెంట్ నందు, పెద్దారెడ్డి, బుక్కాపురం శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ కి నివాళులు......

నేతాజీ జయంతి సందర్భంగా అలంపూర్ పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల నేతాజీ విగ్రహానికి సామాజిక సేవ సమితి డైరెక్టర్లు జి.రాజు, నరసింహ, ఆశన్న, న్యాయవాది మధు, వివేకానంద యూత్ ఆధ్వర్యంలో సంజీవ నాయుడు, న్యాయవాది వెంకటేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

భావి తరాలకు స్ఫూర్తిదాత నేతాజీ



నవ తెలంగాణ- ఊట్కూర్

నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని నిడుగుర్తి గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని మంగళవారం మండల పరిధిలోని నిడుగుర్తి ఎంపీపీఎస్ పాఠశలలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి కాలంలో అత్యున్నత ఐసిఎస్ సివిల్ సర్వీస్ పరీక్షలో దేశంలోనే 4వ స్థానం పొంది ఉన్నత ఉద్యోగం లో చేరకుండా గాంధీజీ సహాయనిరాకరణ ఉద్యమానికి ప్రేరణ పొంది అన్నిటినీ వదిలి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం జరిగిందన్నారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నప్పుడే దేశానికి స్వాతంత్ర్యం కోసం అహింస విధానం నచ్చక శత్రువుకి శత్రువు మిత్రుడు అనే సామెత ప్రకారం బ్రిటన్ కి శత్రువు అయిన జర్మనీ తో స్నేహం చేసి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే ఆర్మీని స్థాపించి ఛలో ఢిల్లీ, జై హింద్ అంటూ పోరాటానికి సిద్ధపడిన వీరుడు నేతాజీ అన్నారు. ఈ కార్యకమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, లియాకత్,శ్రీనివాస్, ఆంజనేయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సిరెడ్డికి ఘన నివాళి



నవతెలంగాణ- ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలోని అల్లపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిజ్వారం నర్సిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్లకృష్ణ మెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంటనే ఎంపీపీ ప్రతాప్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, సర్పంచ్ వీరన్న గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి విగ్రహావిష్కరణ



నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని ఆమీన్ పూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో స్థానిక సర్పంచ్ యశోదమ్మ కుమారుడు కీ .శే. నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆవిష్కరించారు అనంతరం పాఠశాలకు పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రుల పేరు గ్రామ పేరు తీసుకుని రావాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ యశోదమ్మ మాట్లాడుతూ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు కోరారు. వీటికను ఎమ్మెల్యే అనుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తకోట కార్తీక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ,కాంగ్రెస్ మండల నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి ,జనార్ధన్ రెడ్డి, లింగం మోహన్ రెడ్డి రవికుమార్ ,పగిడిమారి బస్వరాజ్ గౌడ్ ,ఓబ్లాపూర్ వెంకటేష్, అమీన్ పూర్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా అందోళనలు

- బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు రైతులు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలి
- సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు పి జయలక్ష్మి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సిఐటియు జోగులాంబ గద్వాల జిల్లా కమిటీ సమావేశం మంగళవారం టీఎన్జీవో హల్ నందు ఏ వెంకటస్వామి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జయలక్ష్మి గారు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలతో పాటు రాష్ట్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్లు తోపాటు సంయుక్త కిషన్ మోర్చా రైతు సంఘాలు కూడా భారత్ బంద్కు పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ఇప్పటివరకు దేశంలో తమ శ్రమ ద్వారా సంపద సృష్టిస్తున్న కార్మికుల గురించి రైతులు వ్యవసాయ కూలీల, నిరుద్యోగుల గురించి దేశంలో ఉన్నట్టు తెలిపారు. యువత గురించి వారి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయడం లేదన్నారు.ఎన్నో పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సైతం ఈ దేశంలో ఉన్నటువంటి కొంతమంది పెట్టుబడుదారుల కోసం సవరణ చేసి కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేసే విధంగా చేశాడని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలు కట్టబెట్టే విధంగా వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చాడని వాటిని రద్దు చేయడానికి రైతంగం 13 నెలలపాటు వీరోచిత పోరాటం చేసి విజయం సాధించారని ఇప్పటికి గిట్టుబాటు ధర చట్టం లేదని వ్యవసాయ కూలీలకు ఉపాధికి గ్యారెంటీ లేకుండా పోయిందని ఇప్పటివరకు దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు పోతున్న పట్టించుకునే నాధుడు లేదని ఉపాధి లేక నిరుద్యోగులు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో అడ్డ కూలీలు అమాలీలుగా ఆటో రిక్షా కార్మికులుగా జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశంలో ప్రజల పైన భారాల మోపేందుకు పెట్రోల్ డీజిలు వంట గ్యాస్ ధరలతోపాటు రోజువారి కూలినాలు చేసుకొని బ్రతికే సామాన్య ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి నడ్డి విరుస్తున్నారని కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా కనీస వేతనాలు లేకుండా పనిగంటలు పెంచి కార్మిక వర్గాన్ని సుడిగుండంలోకి నెట్టుతున్నారని తెలిపారు. దేశ స్వదేశీయ పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని వీటి పరిరక్షణ కొరకు ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెకు భారత్ బంద్కు పిలుపునివ్వడం జరిగిందని దీన్ని కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలందరూ జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి కార్యదర్శి వీవీ నరసింహ కమిటీ మెంబర్స్ వెంకటేశు నరసింహ డ్యామంజి ఘటన ఈశ్వర్ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు

పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యానే

- విద్యార్థులతో ముఖాముఖిలో ఎంపీపీ విజయ్ కుమార్
- గట్టు మండలం 10వ తరగతిలో 100 ఉత్తీర్ణతే లక్ష్యం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంవిఎఫ్ ఫౌండేషన్ జాతీయ కో ఆర్డినేటర్ వెంకట్ రెడ్డి



గట్టు : మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల 100శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో ముఖాముఖి చర్చ అనే కార్యక్రమంను ఎంచుకున్నారు.ఇందులో భాగంగా నేడు ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో ముఖాముఖి చర్చలో విజయ్ కుమార్ పాల్గొన్నారు. మండలంలోని పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఒక్క విద్యార్థి ,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థికి ఎగ్జామినేషన్ కిట్ ను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం వీ ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి గట్టు మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీపీ ని అభినందించారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ,ఎంపీటీసీ ప్రజా ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సలహాలు,సూచనలు చేశారు. ఉప సర్పంచ్ వీరేశ్ బసాపురం, తుమ్మల చెర్వు గ్రామాల విద్యార్థుల ప్రయాణం కొరకు 2 సైకిళ్ళు వితరణ చేస్తా అన్నారు.ఎం.వి ఫౌండేషన్ వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ మీ ఎంపీపీ విజయ్ కుమార్ విద్యా అభివృద్ధి కోసం ఇంతగా కృషి చేయడం అనేది అభినందించిన తగిన విషయమని అన్నారు.నేను ఇక్కడ విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి నా వంతుగా ఈ పాఠశాలకు చుట్టుపక్కన గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ కోసం కృషి చేస్తానన్నారు. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని పాఠశాలకు పంపడానికి ప్రతిరోజు ఎంత శ్రమ చేస్తున్నారు ఒక్కసారి ఆలోచించి మీరు పాఠశాలకు వచ్చిన విషయాన్ని గుర్తించి చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.నో హాలిడే,నో రిలాక్స్,నో కాంప్రమైజ్ అంటూ మీ తల్లిదండ్రులు మిమ్మల్ని బడికి పంపిస్తున్నారు అని అన్నారు.అమ్మ చదువుకోలేదు,అమ్మమ్మ చదువుకోలేదు,వాళ్ళ అమ్మమ్మ చదువుకోలేదు అయినా మనల్ని పాఠశాలకు పంపిస్తున్నారు... ఇది చాలు మన చదువు పట్ల మన తల్లిదండ్రులు తీసుకున్నా శ్రద్ధ ఏందో...అని అన్నారు వాళ్ళ బాధ్యతలు వాళ్ళు సక్రమంగా నిర్వర్తించారు అందుకే ప్రతి ఒక్కరు బాగా చదువుకొని పదవ తరగతిలో 10/10 జీపీఏ పాయింట్ సాధించాలి అని తెలిపారుఎంపీపీ విజయకుమార్ మాట్లాడుతూ

గట్టు మండలంలోని విద్యాభివృద్ధి కోసం గ్రామాల్లో సర్వేలు చేయించి బడి బయట పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం భుజానికి ఎత్తుకొని ఆయా



గ్రామాల్లో వాలంటీర్లు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎం.వి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుగట్టు మండలంను చాలెంజ్ గా తీసుకొని విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకో విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత విద్యలకు గొప్ప స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారుమండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10/10 పాయింట్లు సాధించాలని కోరారు అలా 10/10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు 5016/-నగదు పారితోషికం ఇస్తా అని వారిలో ఉత్సాహం నింపారు ఈ ముఖాముఖి కార్యక్రమం యొక్క వాస్తవ ఉద్దేశం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించడమే కాకుండా భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని విద్యార్థి తనకు ఇష్టమైన భవిష్యత్తును రూపుదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యకమంలో ఎంఇఓ కొండ రెడ్డి,ఎం.వి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ ఆనంద్ గౌడ, ఐపీఎస్ అధికారిణి లక్ష్మి ఎంవిఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధి సాయికుమార్ ,ఉప సర్పంచ్ వీరేశ్, మెస్త్రి తిమ్మప్ప, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి తిమ్మన్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సన్ గౌడ్ డీలర్ తిమ్మప్ప కుమ్మరి రాముడు సోములా నాయక్ గోపాల్ బాలు నాయక్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు అనితకు సత్కారం



నవతెలంగాణ-ఊట్కూర్

ప్రవేట్ పాఠశాలలతో పోటీపడుతూ నాణ్యత తో పోటీ పరీక్షల్లో అన్నిట్లో ప్రభుత్వ పాఠశాలలు ముందుంటున్నాయని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి అన్నారు.విద్యార్థుల నిరంతర అభివృద్ధికై తన వంతు కృషి చేస్తున్నఊట్కూర్ లోని జిపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న అనిత ఉపాధ్యాయు రాలు కు జిల్లా పరిపాలన అధికారి గుర్తించి ప్రత్యేకంగా ప్రశంస పత్రం పంపిం చడం సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు, పేద బడుగు, బలహీన వర్గాలకు ఆయువు పట్టు అయిన ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అందరూ నిరంతరం తపన పడుతున్నారన్నారు నేడు ప్రైవేట్ పాఠశాలలతో పోటీ పడుతూ నాణ్యతలో, పోటీ పరీక్షలో అన్నిట్లో ప్రభుత్వ పాఠశాలలు ముందు ఉంటున్నాయన్నారు దానికి మూల కారణం నిరం తరం విద్యార్థుల శ్రేయస్సు కే పరితపించే ఉపాధ్యాయులు ఉండటమే అలాంటి అనిత టీచర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ లెటర్ రాయడం అనేది ఉపాధ్యాయుల సేవలకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నా మన్నారు సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ కి పి ఆర్ టి యు సంఘం తార్పున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ఆశ యాలకు అనుగుణంగా జిల్లాను విద్యా రంగంలో మరింత ముందుకు నిలబెట్టుటకు జిల్లా ఉపా ధ్యాయ బృందం అంత మరింత కృషి చేస్తామని అన్నారు. అలాగే సన్మానం పొందిన ఉపాధ్యాయురాలు అనిత కి ప్రత్యేక ఆశీసులు ఇలాంటి సన్మా నాలు విద్యార్థుల సేవకు అంకి తమైన మీలాంటి వారికి దక్కిన నిజమైన గుర్తింపు, అన్నారు నిరంతరం వీటిని ఓ ప్రేరణ గా భావించి ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం లక్ష్మారెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాస్ భాస్కర్ గోపాలకృష్ణ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్ గోవర్ధన్ సునంద,శ్రీవిద్య,భ్రమరాంబ, శశిరేఖ, సభా సుల్తానా, చంద్రకళ ,ఫజల్ గఫార్, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్త, రైల్వేస్ అండ్ రోడ్ సేఫ్టీ అధికారి ఏ డి జి పి మహేష్ భగవత్ కమిషనర్లకు అన్ని జిల్లాల ఎస్పీలకు రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రత నియమాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా రోడ్డు ప్రమాదాలు మరియు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు విషయాల గురించి జిల్లాల ఎస్పీ లను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రహదారి భద్రతపై సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జిల్లా రహదారి భద్రత కమిటీలు ప్రతి 3 నెలలకు ఒకసారి కమిటీ మీటింగ్ నిర్వహించాలని, రహదారి భద్రత ప్రమాణాలను మెరుగుపరచాలని, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో నేషనల్ హై వేలు %చీఎ-167, చీఎ-150, చీఎ-167శాతం మొత్తం 80 కిలోమీటర్లు ఉన్నాయి, స్టేట్ హైవే లు %ూ ఎ% -38 కిలోమీటర్స్ ఉన్నాయి. జిల్లాలో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి బ్లాక్ స్పాట్స్, మరియు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ ను గుర్తించడం జరిగింది. నారాయణపేట జిల్లాలో ఎలాంటి బ్లాక్ స్పాట్స్ లేవని, జిల్లాలో నారాయణపేట సర్కిల్ లో 8, కోస్గి సర్కిల్ 9, మరికల్ సర్కిల్ పరిధిలో 9, మక్తల్ సర్కిల్లో 23 ను మొత్తం జిల్లాలో 49 యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ గుర్తించి సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సైన్ బోర్డ్స్, బారికేడ్స్, బోల్లర్ట్స్ఏర్పాటు చేయడం జరిగింది. వీటితోపాటు యాక్సిడెంట్స్ నివారణకు ఆకస్మిక వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని %చీఎ%-167 పై వేగ నియంత్రణ గురించి స్పీడ్ గన్ తో జరిమానాలు విధించడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐలు, పోలీసు కళాబృందం, షీ టీమ్స్ ద్వారా రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మరియు మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేసినవారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అలాగే జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ గురించి 8 మంది పీసీలతో ట్రాఫిక్ వింగ్ ను ఏర్పాటుచేసి ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ అవగాహన కార్యక్రమాలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఆర్బి, ఐటీ కోర్ స్టాఫ్ మొదలవారు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
బుధవారం | జనవరి 24, 2024 | www.navatelangana.com

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



నవతెలంగాణ నారాయణపేట టౌన్

నారాయణపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ గ్రామం లో మంగళవారం సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం మాట్లాడుతు భారతస్వాతంత్ర సమరం "వీరులలో అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరగని వ్యక్తిత్వంతో మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందము శోభారాణి, భాను ప్రకాష్, మధుసూదన్ రావు, విజయ్ కుమార్, నిర్మల సురేఖ, శిరీష, కృష్ణవేణి, షమీనా బేగం మరియు మాణిక్యప్ప, సాయి కృష్ణ కుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

తిమ్మారెడ్డికి ఘన నివాళి



గట్టు : మండలం పరిధిలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిమ్మారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంటనే ఎంపీపీ ప్రతాప్ గౌడ్, గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి బిఆంఎస్ పార్టీ సీనియర్ నేత గద్దం కృష్ణారెడ్డి, సర్పంచ్ అనిత జగదీశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి నా ధ్యేయం.

- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు



నవతెలంగాణ- ఉండవల్లి.

అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడమే నాది వేయమని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి అన్నారు. మంగళవారం మా నపాడు మండల పరిధిలోని కల్కుంట్ల గ్రామంలోని నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని వారు హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే విజయ్ మాట్లాడుతూ. అలంపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 22 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం చేపట్టినట్లు వారు వెల్లడించారు. గ్రామ అభివృద్ధి కోసం నిదులేచిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ అశోక్ రెడ్డి వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి. సర్పంచ్ ఆత్మలింగారెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్థానికులు పాల్గొన్నారు.

27న బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జనవరి 27న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరుగనున్నాయని బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క కాశీనాథ్ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు .బీసీలకు రాజ్యాధికారం కోసం జరిగే ఉద్యమంలో బీసీలంతా చైతన్యవంతంగా ముందుకు కదలాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పాండు యాదవ్ రాష్ట్ర నేతలు నాగరాజు యాదవ్, శెట్టి భాస్కర్, నరహరి ,చెన్నయ్య, ముదిరాజ్ నాయకులు, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

25వ సాంస్కృతిక కార్యక్రమాలు

నవ తెలంగాణ- అలంపూర్

ఈనెల 25వ తేదీన అలంపూర్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో దేశభక్తిపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షకార్యదర్శులు అక్బర్ ఆలీ, ఆశన్న మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గేయాలను, దేశభక్తి పాటలకు నృత్యమును ప్రదర్శించాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థుల్లోని దేశభక్తిని పెంపొందించేందుకుగాను, సృజనాత్మకతను, కలలను వెలికి తీసేందుకుగాను, విద్యార్థులకు చైతన్యమును కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థినివిద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ని కలిసిన ఎంపీపీ



గట్టు : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మంగళవారం జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ని ఎంపీపీ విజయ్ కుమార్ కలిశారు. గట్టు మండలం విద్యా ప్రమాణాలు పెంచుటలో భాగంగా వివిధ పాఠశాలలో టీచర్ల కొరత ఉంది.నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి తల్లిదండ్రులు విద్యార్థులను సక్రమంగా పాఠశాల పంపే విధంగా గ్రామాల్లో తీసుకోవలసిన చర్యల గురించి మరియు మండలంలోని రోడ్ల స్థితిగతులపై చర్చించి రోడ్లు వేయుట ,ఇతర అభివృద్ధి పనులపై చర్చించి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా కలెక్టర్. స్పందించారు.

పాఠశాలకు పలు పరికరాలు అందజేత

నవతెలంగాణ-దోమ

పాఠశాలకు పలు పరికరాలను మండల పరిధిలోని బొంపల్లి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఈ.వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మోడీ బిల్డర్స్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. డొనేట్ చేసిన 106 డ్యూయల్ డెస్క్ బెంచ్‌లు, 10.గ్రీన్ బోర్డులు,16 టేబుల్స్‌ను బొంపల్లి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలు బాష్పల్లి, గొడగొనిపల్లి, దోర్నాల పల్లి, మైలారం, కేశలమ్మ తండా, గోన్య నాయక్ తండా, జహంగీర్ సాబ్ తండా, రత్న నాయక్ తండా, గూడూర్, దొంగయేన్కేపల్లి, పాఠశాలకు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ హరి చందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ రాములు, ఎస్ఎంసీ చైర్మన్ అనంతయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం

- క్రీడాధికారి ప్రవీణ్

నవతెలంగాణ-చౌదాపూర్

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని క్రీడాధికారి ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థుల కు ఆట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి సమాజంలో విద్యార్థులు కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారిస్తున్నారని దానివల్ల మానసిక ప్రశాంతత ఉండడం లేదన్నారు. ఆటలు ఆడడంతో శారీరక దృఢత్వం, మానసికోల్లాసం కలుగుతుందని, క్రీడలలో రాణించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ వస్తాయని ఉద్యోగ సమయాల్లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిమ్మా నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యా ర్థులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు : ఏఎస్ఐ



నవతెలంగాణ నారాయణపేట టౌన్

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట మండలం, బైరంకొండ గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీ దేవి మాట్లాడుతు స్కూల్లో, బస్టాప్ లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు.ఏటువంటి విష యాలు ఉన్న తల్లిదండ్రుల ద్వారా ధైర్యంగా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుంది. సమయని వృదా చేయకుండా చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనతో జీవితంపై ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకుని ఏదైనా ఉద్యోగం సాధిస్తామని టార్గెట్ పెట్టుకొని చదివి ఉద్యోగం సాధించి మీ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. మిమ్మల్ని చదివించడానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకుని చదువుపై శ్రద్ధ వహించాలని ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, షి టీం పోలీసులు బాలరాజు, సమిన, లయక్ మొదలగు వారు పాల్గొన్నారు.



కోస్గి : శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్ర లో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనలో 07 మందిపై ఇప్పటికే పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేపట్టామన్నారు. మరి కొంత మందిపై విచారణ చేస్తున్నామని అన్నారు. వారికి సంబంధించిన వివరాలు, వీడియోస్ తమ దగ్గర ఉన్నాయని వారిపై చట్ట ప్రకారం తప్పక చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ప్రజలు నమ్మరాదని సూచించారు. అల్లర్లు జరగకుండా ముందస్తుగా భారీ బందోబస్తు చేపట్టామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై, అడ్మిన్ లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని మతాల వారు శాంతియుతంగా ఉండి సోదరా భావం కలిగి ఉండాలని కుల మతాలకు అతీతంగా పండుగలు జరుపుకోవాలని కోరారు.

ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టం ను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్

నవతెలంగాణ కందనూలు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధం పట్టుకున్న నగదు, మద్యం వివరాల నిర్వహణ కు ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టంను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు.ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈ ఎస్ఎంఎస్ పోర్టల్ లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారులు,రాష్ట్ర సి ఈ ఓ లు, జిల్లా, రాష్ట్రస్థాయి నోడల్ అధికారుల పాత్ర, తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈవోలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీరు మంగళ వారం న్యూ ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగదు, మద్యం కు సంబంధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని, ఇందులో భాగంగా అనుసరించవలసిన పద్ధతులు, ఎఫ్ ఎస్ టి బృందాలు,వ్యయ నిర్వహణ కమిటీలు ఆప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు ,అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బాధ్యతలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విడత ఎన్నికలలో నగదు ,మద్యం సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను సైతం అప్ లో పొందు పరచనున్నట్లు వారు వెల్లడించారు. అంతేకాక నగదుకు సంబంధించి క్యూఆర్ కోడ్ ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికలలో రూపొందించిన క్యూఆర్ కోడ్ ను 1 లక్ష 38 వేలమంది వినియోగించడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఈ యాప్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఏఓ చంద్రశేఖర్, డిఆర్డిఓ నర్సింగరావు, జెడ్పీ సీఈవో ఉష, డీపీఓ కృష్ణ హాజరయ్యారు.

ప్రజాపంథా తో మూడు విప్లవ పార్టీలు విలీనం

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

దేశంలోని ప్రజాపంథా తోపాటు మూడు విప్లవ పార్టీలు విలీనం,ఆల్ ఇండియా విప్లవ పార్టీగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆవిర్భావం అనీ సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బి.రాము అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లోని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ సమావేశంలో బి. రాము మాట్లాడుతూ సీపీఐ(యం.యల్) ప్రజాపంథా,పీసీసీ సీపీఐ(యం.యల్), సీపీఐ(యం.యల్) రివల్యూషనరీ ఇన్షియేటివ్ మూడు పార్టీలు కలసి ఒకే పార్టీగా 18 రాష్ట్ర లో ఆవిర్భవిస్తున్నట్లు సీపీఐ (యం.యల్) మాస్ లైన్ ఆల్ ఇండియా పార్టీ గా అన్నీ రాష్ట్ర లో ప్రకటించడం జరిగిందని ఈ సందర్భంగా నారాయణ పేట జిల్లా కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాన్ఫరెన్స్ 2024 మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరపాలని ఈ పార్టీల యూనిటీ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ కమిటీ నిర్ణయించింది.మార్చి 3వ తేదీన వేలాది మందితో ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ వుంటుంది మార్చి 4.5 తేదీలలో ప్రతినిధుల మహాసభ సీపీఐ (యం.యల్) మాస్ లైన్ పార్టీకి సెంట్రల్ ఆర్గాన్ (పత్రిక) పేరును కూడా మాస్లైన్ (మాస్ లైన్)గా వుండాలని ఈ పార్టీల ఆర్గనైజింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందని అన్నారు.ఈ వెలుగులో ఇతర విప్లవశక్తులను కలుపుకొని బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి,దేశంలో బలమైన విప్లవ పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తుంది. దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, లౌకిక,ప్రజాస్వామిక విలువల కోసం నిరంతరం కృషి చేస్తుందని,ప్రజల పక్షాన మరింత రెట్టింపు ఉత్సవంతో పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాడతామని వారు అన్నారు. ఇకనుండి ప్రజాపంథా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ గా కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్, సలీమ్ ,జిల్లా నాయకులు యాదగిరి, కిరణ్,నాయకులుచెన్నారెడ్డి,ప్రశాంత్,బి.నరసింహ, కెంచె నారాయణ,అంజి,చెన్నప్ప,వెంకట్ రాములు, సాదిక్,రాములు,సాయికుమార్,సలీం,బాలు, పాల్గొన్నారు.

గిడుగు జాతీయ సాహితీ పురస్కార గ్రహీత మేఘన శివాని గోగు



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ వారు, శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి 84వ వర్ధంతి వేడుకల్లో భాగంగా, బీహెచ్ఈఎల్, రామచంద్రా పురం చెందిన కుమారి కళారత్న మేఘన శివాని గోగును 'గిడుగు జాతీయ సాహితీ పురస్కారం'తో ఘనంగా సత్కరించారు. మెల్బోర్న్, ఆస్ట్రేలియా నుంచి మాస్టర్ అఫ్ ఇంజనీరింగ్ విద్యను పూర్తిచేసుకొని, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో మేఘన సేవలు అందిస్తుంది. తెలుగు సాహిత్య రంగంలో తన పతిభకు గాను ఈ పురస్కారాన్ని తనకు బహుకరించామని గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షురాలు గిడుగు కాంతి కృష్ణ పేర్కొన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం, భాగ్‌లింగంపల్లి, హైదరాబాద్‌లో జరిగిన ఈ వేడుకలో రిటైర్డ్ జస్టిస్ జి.చంద్రయ్య, విశ్రాంత హైకోర్ట్ న్యాయమూర్తి చైర్మన్, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ బీ.కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి, ప్రసిద్ధ విద్యావేత్త, టీవి.సినీ దర్శకులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్, జెఎన్ఎఎఫ్ఎ. యూనివర్సిటీబీ గౌడా.జల్లి విద్యాధర్ ఐఆర్ఎస్ – ప్రముఖ కవి, అధ్యక్షులు, విమల సాహితీ సమితిబీ గౌడా. నాళేశ్వరం శంకరం –సుప్రసిద్ధ కవి, సాహితీవేత్త, అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘంబీ కళారత్న డా.బిక్కి కృష్ణ –సుప్రసిద్ధ కవి, విమర్శకులు, సీనియర్ పాత్రికేయులు, అధ్యక్షులు, నవ్యాంధ్రరచయితల సంఘం బీ శ్రీ సాదనాల వేంకట స్వామి నాయిడు– సినీ గీత రచయిత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్వర్ణ నంది బహుమతి గ్రహీత, తదితరులు పాల్గొని మేఘనకు తమ ఆశీస్సులను తెలిపారు. ఇంత మంది అభినందనలు తమ కుమార్తెకు అందినందుల, మేఘన తల్లితండ్రులైన డా.గోగు వెంకటేశ్వర్లు, బి హెచ్ ఈఎల్ అధికారి, డా.గోగు శారద వెంకటేష్, ఆర్సీఓ (హెచ్ఆర్ఆర్‌వెస్ట్), తెలంగాణ గురుకుల విద్యాసంస్థలు, హర్షం వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీది గొప్ప పోరాటం

- బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి.రాచయ్య
- కోటమర్పల్లిలో ఘనంగా నేతాజీ 127 జయంతి



నవతెలంగాణ-మర్పల్లి

దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీది గొప్ప పోరాటమని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి.రాచయ్య అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆయన విగ్రహాలకు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయనది గొప్ప పోరాటమని కొన్నివేలమంది యువకులను బ్రిటిష్ వారిపై పోరాటానికి సిద్ధంచేసి బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేసాడన్నారు. ఇలాంటి మహానుభావుల పోరాట ఫలమే ఈ రోజు మన స్వేచ్ఛ స్వాతంత్ర్యమని, అంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశాన్ని సమైక్య భావంతో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యువకునిపై ఉందన్నారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 2 అధ్యక్షుడు, రఘుపతి రెడ్డి మాజీ పీఎసీఎస్ చైర్మన్, డి.మధుకర్ రెడ్డి మాజీ సర్పంచ్, రేవంత్ రెడ్డి, అప్పని నర్సిములు సీనియర్ నాయకులు, తమ్మలి కృష్ణయ్య మాజీ వీఆర్వో, తైసిన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, బలరాంగౌడ్ బీజేపీ, కృష్ణారెడ్డి, జలీల్, ఈడిగి శ్రీశైలం ఫీల్డ్ అసిస్టెంట్, కావలి రాచయ్య, నజీర్ మియా, కావలి అశోక్, కుమ్మరి పాండు, చిట్టెంపల్లి సురేష్, నవీన్, ఫాయ్యుమ్, అరవింద్, సుభాన్, ప్రసాద్, పోచారం అంతయ్య, సంగయ్య, అబేద్ మియా, ఫక్రోద్దీన్, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి







- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- రూ.17 లక్షలతో ముజాహిద్‌పూర్ గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

నవతెలంగాణ-కుల్కచర్ల

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో రూ.17 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని సర్పంచ్ లక్ష్మీ ఆనంద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం పాలకవర్గం సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యమ్మహరిశ్చందర్, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, ఎంపీడీవో నాగవేణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, సీనియర్ నాయకుడు న్యాయవాది చెలిమిల్ల బాల ముకుందం ముదిరాజ్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు యాదయ్య, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు శివరాం నాయక్, రవీందర్ నాయక్, వెంకటేష్ గౌడ్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సర్పంచుల వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో 2019-2024 సంవత్సరానికి సంబంధించిన పరిగి నియోజకవర్గ సర్పంచుల వీడ్కోలు సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులను, అధికారులను ఘనంగా సన్మానించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి చాలామంది బంగారం తాకట్టు పెట్టి గ్రామాలను అభివృద్ధి చేశారని తెలిపారు. గ్రామాల్లో ప్రెస్టేజ్‌కు పోయి అప్పులు చేసి అభివృద్ధి చేసిన గత ప్రభుత్వం వారికి నిధులు మంజూరు చేయలేదని తెలిపారు. సర్పంచులు ఎవరూ అధైర్యపడవద్దని త్వరలోనే కింది స్థాయి నుంచి విడుదల వారీగా నిధులు మంజూరు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు అరవిందరావు, అనసూయమ్మ, సత్యమ్మ, జడ్పీటీసీలు హరిప్రియ ప్రవీణ్‌రెడ్డి, ఎంపీ టీసీలు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి వినాయకుడి సన్నిధిలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-తాండూరు

కాణిపాక శ్రీవరసిద్ధి వినాయకుడిని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.